# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక


NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 16.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 260 ‖ వెల (Price) రూ.8.00 | విదియ

ఆదివారం, సూర్యోదయం: 6-23, సూర్యాస్తమయం: 6-26. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: విదియ సాయంత్రం 4-59 వరకు. నక్షత్రం: హస్త ఉదయం 11-45 వరకు, తదుపరి చిత్త. వర్జ్యం: రాత్రి 8-45 నుంచి రాత్రి 10-33 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-55 నుంచి సాయంత్రం 6-25 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-49 నుంచి సాయంత్రం 5-37 వరకు. అమృతకాలం: లేదు. శుక్ర మౌఢ్యం ప్రారంభం.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

41 దేశాలపై ట్రావెల్ బ్యాన్!

ట్రంప్ సర్కారు యోచన

జాబితాలో ఉత్తరకొరియా, అఫ్గానిస్థాన్ తదితర దేశాలు

›7

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# మరణ శాసనం రాసిందెవరు?

సీఎం అబద్ధం | ఖుల్లం ఖుల్లా | అసలు నిజం



**31 అక్టోబర్ 2024**

ఇది నాగార్జున సాగర్ జలాశయం. కృష్ణా నదీ జలాల వాడకానికి ఆయువు పట్టు. ఈసారి కృష్ణాకు వరుసగా 70 రోజుల పాటు వరద వచ్చింది. 2024 అక్టోబర్ 31 నాటికే పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యమైన 312 టీఎంసీలకు చేరుకున్నది. ఆ తర్వాత కూడా సాగర్‌కు ఎగువ నుంచి దాదాపు 53,637 క్యూసెక్కుల వరద కొనసాగింది. దిగువకు పోయేది పోను, వాడేది వాడగా, డిసెంబర్ 3వ తేదీకి కూడా సాగర్ 306 టీఎంసీలతో కళకళలాడింది.

## అన్యాయం ఎవరిది?

"కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి 811టీఎంసీలు ఉంటే తెలంగాణకు 299టీఎంసీలు, ఏపీకి 512టీఎంసీలని ఒప్పుకున్నరు. 66: 34శాతం నిష్పత్తిలో జలాల వినియోగానికి సంతకాలు చేసి తెలంగాణకు శాశ్వతంగా మరణశాసనం రాశారు."

- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

**15 మార్చి 2025**

కేవలం వంద రోజులు గడిచాయి. ఇవాళ మార్చి15. సాగర్‌లో ఉన్న నీళ్లు కేవలం 148.73 టీఎంసీలు. అంటే డెడ్ స్టోరేజీకి (131 టీఎంసీలు) పోగా అందుబాటులో ఉన్న నీళ్లు కేవలం 17 టీఎంసీలే. సాగర్ కింద ఇంకా పంటలకు తడులు అవసరం ఉన్నాయి. హైదరాబాద్ తాగునీటికీ సాగరే దిక్కు. మరి కేవలం మూడు నెలల కాలంలో ఏకంగా 164 టీఎంసీలు ఖాళీ అవడానికి కారణం ఏమిటి?

## కాళేశ్వరం నుంచి సూర్యాపేటకు చుక్కనీళ్లు పోలే

సూర్యాపేట జిల్లాకు కాళేశ్వరం నుంచి చుక్క నీళ్లు రాలేదు. ఏడేండ్లపాటు వచ్చినవి శ్రీరాంసాగర్ నీళ్లే.. ఆ నీటితోనే పంటలు సాగయినయి. గతంలో రాష్ట్రంలో ఎక్కడ పంటలు పండినా కాళేశ్వరం ప్రాజెక్టుతోనే అన్నరు. ఎస్సారెస్పీ కింద పండినా ఇంకెక్కడ పండినా కాళేశ్వరం నీళ్లే అన్నరు. ప్రాజెక్టు కుప్పకూలింది. లక్ష కోట్లు ఆవిరయ్యాయి. కానీ ఈ ఏడాది కాళేశ్వరం లేకుండానే ఒక్క సీజన్‌లోనే తెలంగాణ రైతులు 2.6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించిండ్రు.

- అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన



## మా పొలాల్లో పారింది కాళేశ్వరం నీళ్లే: రైతులు

కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసి మా పంటలకు నీళ్లందించిండు. ఎస్సారెస్పీ కాలువల్లో పారింది ముమ్మాటికీ కాళేశ్వరం నీళ్లే. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి కనీస అవగాహన లేకుండా రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడుతున్నడో అర్థమైతలేదు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు ఈ కాలువలకు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదు. ఏడేండ్ల సంది పంటలు కోసినంక కూడా వద్దన్నా నీళ్లిచ్చి ఆదుకున్నది ఒక్క కేసీఆరే. మెట్ట భూములు కూడా సస్యశ్యామలంగా మారినయి. ఇప్పుడు నీళ్లు ఇయ్యండి సారూ.. అని మొత్తుకున్నా ప్రాజెక్టుల్లో నీళ్లు ఉంచుకొని కూడా ఇస్తలేరు. వరి పొలాలు మళ్లీ బీడు భూముల్లెక్క మారినయి. మా పొలాలు కనీసం పశువులు మేసేందుకు కూడా పనికిరాకుండా మాడిపోయినయి. రైతుల శాపం కచ్చితంగా తగులుతది. నీళ్లిచ్చుడు చేతగాక సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలాడుతున్నడు. ఇదేం పద్ధతి?

- గోనెల లక్ష్మయ్య, రైతు, వల్లభాపురం, సూర్యాపేట జిల్లా

›లోపలి పేజీల్లో

**ఏడాదిలో మేం చేసిన అప్పు.. 1,58,041 కోట్ల రూపాయలు** | అంగీకరించిన సీఎం | చెల్లింపులపై సర్కారులో తలో మాట

# 24:76

వంద రోజుల క్రితం నిండుగా కళకళలాడిన నాగార్జున సాగర్‌లో మన వాటా నీళ్లు మనకు రాకముందే డెడ్ స్టోరేజీకి దగ్గర కావడానికి కారణం ఆంధ్రప్రదేశ్! వరద ఆగిపోయిన తర్వాత సాగర్ నీళ్లలో ఆంధ్రప్రదేశ్ 75.73 శాతం వాడుకుంటే తెలంగాణ వాడింది కేవలం 24.27 శాతం నీళ్లు మాత్రమే. తాత్కాలిక ఒప్పందం ప్రకారం చూసినా ఏపీ వాడుకోవాల్సింది 66 శాతం మాత్రమే. తెలంగాణకు 34 శాతం రావాలి.

కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ తెలంగాణకు మరణ శాసనం రాసారని ఆరోపిస్తున్న కాంగ్రెస్ సర్కారు పెద్దలు ఇప్పడేమంటారు? ఇప్పుడు కేసీఆర్ అధికారంలో లేరు కదా! పదవిలో ఉన్నది మీరే కదా! మరి 66 శాతం వాటానే వాడుకోవాల్సిన ఏపీ 76 శాతం తరలించుకుపోతుంటే మీరేం చేశారు? తెలంగాణకు 34 శాతం వాటా దక్కాల్సి ఉండగా, కేవలం 24 శాతం నీళ్లే తెచ్చిన పాపం ఎవరిది?

నల్లగొండ జిల్లాలో పంటల్ని ఎండబెట్టి, హైదరాబాద్‌కు తాగునీటి సంక్షోభాన్ని ముంగిట నిలిపి, 11 ఏండ్ల తెలంగాణ చరిత్రలో సాగర్ నుంచి అత్యల్పంగా నీటి వాటా తరలించిన మీరా మరణశాసనాన్ని రాస్తున్నది? లేక కేసీఆర్ సర్కారా? కేసీఆర్ సర్కారు ఉన్న పదేండ్లలో గరిష్ఠంగా (2015-16లో) 36 శాతాన్ని వాడగా, కనిష్ఠంగా చూసినా, వరద పెద్దగా రాని, 2020-21లో కూడా 28 శాతం నీటిని పిండుకోగలిగింది.

**ఇప్పుడు చెప్పగలరా? కృష్ణా జలాలపై మరణశాసనాన్ని రాసింది, రాస్తున్నది ఎవరో!**



**ఇప్పటికి రాలిన మట్టిపూలు 449**

## అప్పులు తప్పించాలనే రుణమాఫీ చేసినం

రైతుల ఆత్మహత్యలకు అప్పులే కారణం. అందుకే దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా రైతు రుణమాఫీ చేసినం. 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్ల రుణమాఫీ చేసినం. దేశంలోనే కేంద్రంతో సహా ఏ ప్రభుత్వమూ ఇంత రుణమాఫీ చేయలేదు.

- అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన

## అయితే ఆత్మహత్యలెందుకు ఆగలేదు?

రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చెప్తున్న మాటలకు.. వాస్తవాలకు పొంతనలేదు. ఓవైపు రుణమాఫీ పూర్తి చేసినట్టు సీఎం రేవంత్‌రెడ్డి చెప్తుంటే.. సొంత పార్టీ ఎమ్మెల్యేలే ఇంకా రుణమాఫీ పూర్తి కాలేదని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికీ సగం మంది రైతులు తమకు రుణమాఫీ కాలేదంటూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. వాస్తవానికి గతంలో ఆయన చెప్పిన రుణమాఫీ అర్హుల సంఖ్య 42 లక్షల మంది. వీరికి రుణమాఫీ చేసేందుకు అవసరయ్యే మొత్తం రూ. 31 వేల కోట్లని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా చెప్పారు. ఆయన చెప్పిన 42 లక్షల మందికి రూ. 31 వేల కోట్ల రుణమాఫీ చేయకుండా రుణమాఫీ ఏ విధంగా పూర్తయినట్టవుతుంది? ఇక కాంగ్రెస్ ప్రభుత్వం అంత గొప్పగా రుణమాఫీ చేస్తే మళ్లీ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఎందుకు కొనసాగుతున్నాయి? ఇప్పటికే 449 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.

**కేసీఆర్‌ను అనలేదు.. బీఆర్‌ఎస్ మార్చురీకి పోతుంది అన్నానంతే** | మాట మార్చిన ముఖ్యమంత్రి రేవంత్

# యూట్యూబర్స్ క్రిమినల్సా?



**జర్నలిస్టుల జాబితాలో లేకుంటే నేరస్థులే**

తోడ్కలు తీస్తా.. బట్టలిప్పించి రోడ్డుపై తిప్పిస్తా

సోషల్ మీడియాలో పిచ్చి ప్రచారం చేస్తున్నరు

అవసరమైతే ఉక్కు చట్టం తెస్తం: సీఎం రేవంత్


హైదరాబాద్, మార్చి 15(నమస్తే తెలంగాణ): యూట్యూబర్స్ క్రిమినల్సా? యూట్యూబ్, సోషల్ మీడియా ద్వారా తమ అభిప్రాయాన్ని వెల్లడించే వాళ్లంతా నేరస్థులా? అవుననేలా సీఎం రేవంత్‌రెడ్డి శనివారం అసెంబ్లీలో వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి

›13వ పేజీలో

### ఇది పాత రేవంత్ మాట

**అక్రమ నిర్బంధాలు జర్నలిస్టులకు కొత్త కాదు. ఈ రాష్ట్రంలో ఈ దేశంలో ఇలాంటివి చాలా చూసినం. జర్నలిజాన్ని పూర్తిగా తమ దొడ్లో కట్టేసుకోవాలనో.. లేకుంటే పాత్రికేయులందరినీ తమ బానిసలుగానో లేకుంటే ఉపాధి హామీ కూలీలుగానో చూడాలనుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే ప్రయత్నం చేస్తున్నదో.. దానిపై కచ్చితంగా మీడియా మిత్రులు అందరూ ఆలోచన చేయాల్సిన సందర్భం వచ్చింది. మీరు మౌనంగా ఉంటే ఇయ్యాల జరిగింది రేపు మీకూ జరుగొచ్చు.**

- 2019 అక్టోబర్ 8న మీడియాతో రేవంత్



# ఉస్మానియా వర్సిటీపై ఉక్కుపాదం

**క్యాంపస్‌లో ఆందోళనలను నిషేధిస్తూ ఆదేశాలు**

ఫిర్యాదులపై అధికారులనే కలవాలని సలహా

ఉత్తర్వులు జారీ చేసిన రిజిస్ట్రార్ ప్రొ.నరేశ్‌రెడ్డి

విద్యావేత్తలు, విద్యార్థి సంఘాల మండిపాటు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి15 (నమస్తే తెలంగాణ): ఎన్నో ఉద్యమాలకు వేదికైన ఉస్మానియా యూనివర్సిటీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. పోరాటాలకు ఊపిరిలూదిన విద్యార్థిలోకంపై కక్షగట్టింది. ఏకంగా ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ ఆవరణలో ఆందోళనలపై నిషేధం విధించింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులపై ఆనాటి పాలకులు ఊరూరా ఉక్కుపాదం మోపుతున్న తరుణంలోనూ ఓయూ విద్యార్థి ఉద్యమంపై ఎలాంటి నిషేధాజ్ఞలు విధించలేదు. కానీ, నేడు 'ప్రతికూల ప్రభావం' అంటూ సాకుగా చూపి రేవంత్ సర్కారు అణచివేత చర్యలకు దిగింది. వర్సిటీలో అన్నిరకాల ధర్నాలు, నిరసన ప్రదర్శనలపై నిషేధం విధిస్తూ శనివారం ఓయూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి

›6వ పేజీలో







## గ్రూప్ పరీక్షల్లో అన్నీ అవకతవకలే

ప్రశ్నపత్రాలు దిద్దినోళ్లు అర్హులేనా? › 9

గ్రూప్1ను జీఆర్‌ఎల్‌లో ఎందుకు పెట్టలే?

బీఆర్‌ఎస్ తెచ్చిన జీవో 55 సోషల్ జస్టిస్‌కు ప్రతిరూపం: ప్రసన్న హరికృష్ణ



# సీమ లిఫ్ట్‌కు బ్రేక్




నమస్తే తెలంగాణ కథనం

**నిబంధనలకు విరుద్ధంగా ప్రాజెక్టు పనులు చేపట్టారని నిర్ధారణ**

**పర్యావరణ అనుమతుల మంజూరుకు కేంద్రప్రభుత్వం నిరాకరణ**

**ఆ ప్రాంతాన్ని పూర్వస్థితికి తెచ్చాకే దరఖాస్తు చేయాలని సూచన**

**25వ ఈఏసీ భేటీలో నిర్ణయం.. 'నమస్తే' కథనంతోనే కదలిక**

**అర్ధరాత్రి వేళ కొనసాగుతున్న ప్రాజెక్టు పనులు బట్టబయలు**

హైదరాబాద్, మార్చి15 (నమస్తే తెలంగాణ): ఏపీ సర్కారు చేపట్టిన సీమ ఎత్తిపోతల పథకం పనులకు పర్యావరణ అనుమతులను మంజూరు చేసేందుకు కేంద్రం నిరాకరించింది. అనుమతులు కావాలంటే ప్రాజెక్టు ప్రాంతాన్ని పూర్వ స్థితికి తీసుకువచ్చాకే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని తేల్చిచెప్పింది. ఈ మేరకు ఇటీవల నిర్వహించిన ఈఏసీ మీటింగ్‌లో నిర్ణయించింది. అనుమతులు లేకుండానే ఏపీ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడంపై గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఎన్జీటీని ఆశ్రయించింది. ప్రాజెక్టు పనులను నిలిపివేయించింది. అయినప్పటికీ అర్ధరాత్రి వేళ ఫ్లడ్‌లైట్ల వెలుతురులోనూ ఏపీ సర్కారు ఆ పనులను కొనసాగిస్తుండగా, దానిని 'నమస్తే తెలంగాణ' ఫొటోలతో సహా బట్టబయలు చేసింది. ఈ నేపథ్యంలో అటు తర్వాత ప్రభుత్వం మరోసారి ఫిర్యాదు చేయడం, ఎన్జీటీ సైతం తీవ్రంగా పరిగణించడంతో తాజా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఏపీ పునర్వ్యవస్థీకరణ

›12వ పేజీలో

## సింగరేణి రక్షణ, వైద్యం ప్రైవేటు చేతికి!

›13

**సంస్థ ప్రైవేటీకరణ వైపు మలి అడుగులు!**

**రక్షణ, వైద్య విభాగాల ఉన్నతాధికారుల కాంట్రాక్ట్ నియామక నోటిఫికేషన్ జారీ**

## కాంగ్రెస్ నేత సంస్థకు బెంచీల కాంట్రాక్ట్!

›6

**అంగన్‌వాడీ బెంచీల కాంట్రాక్ట్‌లో మతలబు**

**టెండర్లు పిలవకుండానే 40 కోట్ల ఆర్డర్లు**

**75 వేల టేబుళ్ల సరఫరాను అప్పజెప్పే కుట్ర**

**కేంద్రీయ భండార్ ముసుగులో ధారాదత్తం**

**బ్లాక్ లిస్ట్ సంస్థకు అప్పగింతపై విమర్శలు**